# చిన్ని చిన్ని కన్నయ్యా.. కన్నులలో నీవయ్యా..

**చిత్రం: భద్రకాళి (1976)**

**పాడినవారు: K J ఏసుదాస్, P సుశీల**

**గీతరచయిత: దాశరధి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

చిన్ని చిన్ని కన్నయ్యా..
కన్నులలో నీవయ్యా..
నిన్ను చూసి మురిసేను..
నేను మేను మరిచేను..

ఎత్తుకుని ముద్దాడి.. ఉయ్యాలలూపేను..
జోలపాట పాడేనూ..
లాలిపాట పాడేను..

**చరణం:**

నీ ఒడిలో నిదురించీ.. తీయని కలగాంచి..
పొంగి పొంగి పోయాను.. పుణ్యమెంతో చేశానూ..
నీ ఒడిలో నిదురించీ.. తీయని కలగాంచి..
పొంగి పొంగి పోయాను.. పుణ్యమెంతో చేశానూ..

ఏడేడు జన్మలకు.. నాతోడు నీవమ్మా..
ఈనాటి ఈ బంధం ఏనాడు విడదమ్మా..

అమ్మవలే రమ్మనగా పాపవలే చేరేవు..
నా చెంత నీవుంటే స్వర్గమే నాదవును..

గాయత్రి మంత్రమును జపించే భక్తుడనే..
కోరుకున్న వరములనూ ఇవ్వకున్న వదలనులే..

స్నానమాడే శుభవేళా కురులలో పువ్వులతో..
దేవివలే నీవొస్తే.. నా మనసు నిలువదులే..
అందాల కన్నులకు కాటుకను దిద్దేను..
చెడు చూపు పడకుండా..అగరు చుక్క పెట్టేను..

చిన్ని చిన్ని కన్నయ్యా..
కన్నులలో నీవయ్యా..
నిన్ను చూసి మురిసేను..
నేను మేను మరిచేను..

ఎత్తుకుని ముద్దాడి.. ఉయ్యాలలూపేను..
జోలపాట పాడేను..
లాలిపాట పాడేను..

జోలాలి..జోలాలి..జోలాలి..జోలాలి
జో..జో..జో..